www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 15 నవంబర్ 2023
5
అన్నమయ్య



త్రోబాల్ పోటీల్లో 'జ్ఞానాంబిక' విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-మదనపల్లె

జాతీయ స్థాయిలో జరిగిన త్రోబాల్ టోర్నమెంట్‌లో స్థానిక జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల విద్యార్థి ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని కరస్పాండెంట్ ఆర్.గురుప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో బికాం మొదటి సంవత్సరం చదువుతున్న పురుషోత్తం ఇటీవల ఉత్తరప్రదేవ్ బిజనూర్లో జరిగిన జాతీయ స్థాయి త్రోబాల్ టోర్నమెంట్‌లో ఏపి జట్టు తరపున పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనపరిచాడన్నారు. సెలెక్టర్లు పురుషోత్తంను జాతీయ జట్టుకు ఎంపిక చేశారని, త్వరలో దుబాయ్‌లో జరిగే అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పురుషోత్తం పాల్గొంటారన్నారు. పురుషోత్తంను ప్రిన్సిపల్ రమాదేవి, పీడీ శరత్నాయక్ అభినందించారు.



విద్యార్థిని అభినందిస్తున్న కళాశాల కరస్పాండెంట్

విద్వేషాలు రెచ్చగొడితే కఠిన చర్యలు : ఎస్‌పి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి కృష్ణారావు

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

సామాజిక మాధ్యమాలలో విద్వేషాలు రెచ్చగొడితే కఠిన చర్యలు తప్పవని ఎస్‌పి బి.కృష్ణారావు అన్నారు. మంగళవారం పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ సామాజిక మాధ్యమలలో అసభ్యకరమైన దుర్భశాలడడం, అవమానకరమైన పోస్టులు చేస్తున్న పుల్లంపేట మండలం వత్తాలురుకు చెందిన చింతా సుదర్శన్ అనే నిందితుడిని అరెస్టు చేశామన్నారు. నిందితుడు సామాజిక మాధ్యమాల్లో అసభ్య కరమైన విద్వేషపూరిత పోస్టులు చేస్తు ఉండేవాడని నకిలీ మెయిల్ ఐడి ద్వారా చిత్రలహరి పేరుతో ఫేస్‌బుక్ పేజీని సృష్టించి అమాయకులను బ్లాక్ చేస్తుండేవాడని పేర్కొన్నారు. బి.ఫార్మసి పట్టభద్రుడైన నిందితుడిని ఆరు నెలల కిందట ఉద్యోగం పేరుతో టిడిపి అనుచరుడితో పరిచయం చేసుకొని నెలకు రూ.8 వేలు జీతం పొందేవిధంగా టిడిపికి చెందిన వాట్సప్ గ్రూపులలో వచ్చే కఠోరమైన, అవమానకరమైన కంటెంట్‌లను 150 గ్రూపులలో పంచుకోవాలనే వారన్నారు. సుధా, సుదర్శన్, సుకన్య, అశ్మితారెడ్డి, మౌనికరెడ్డి, నికితారెడ్డి పేరిట నకిలీ ప్రొఫైల్స్‌తో రాజకీయ నేతలపై అవమానకర సందేశాలు పోస్టు చేస్తుండేవాడని పేర్కొన్నారు. సుప్రీం కోర్టు గైడ్ లైన్స్ ప్రకారం నిబంధనలు ఉల్లంఘించిన నిందితుడిని అరెస్టు చేశామన్నారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు, పోస్టులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎవరు కూడా సామాజిక మాధ్యమాలలో పడి మోసపోకూడదని సూచించారు. సమావేశంలో రాజంపేట డిఎస్‌పి చైతన్య పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలకు తక్షణ పరిష్కారం : ఎస్‌ఇ

ప్రజాశక్తి - రాయచోటి

జగనన్న జగనన్న కాలనీలలో విద్యుత్ సమస్యలు అధిగమించి యుద్ధ ప్రాతిపదికన సౌకర్యాలు కల్పించి వినియోగదారుల నుంచి ఎలాంటి ఫిర్యాదు లేకుండా చూసుకోవాలని ఉమ్మడి వైఎస్ఆర్ జిల్లా విద్యుత్ ఎస్ఇ ఎస్.రమణ పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి డివిజన్ విద్యుత్ శాఖ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని రాయచోటి, వీరబల్లి, లక్కిరెడ్డిపల్లి, రామాపురం, సుండుపల్లి, గాలివీడు, చిన్నమండెం, సంబేపల్లి మండలాల క్షేత్రస్థాయి అధికారులతో ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జగనన్న కాలనీలలో విద్యుత్ వినియోగదారుల నుంచి విద్యుత్ సమస్యలు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. రూరల్ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయాలు అధికంగా ఉన్నాయని, క్షేత్రస్థాయిలో వెళ్లి సమస్యలను గుర్తించి మరమ్మతులు చేసి అంతరాయలను అరికట్టాలని సిబ్బందికి సూచించారు. ఇంటి లోపల ఉన్న విద్యుత్ మీటర్లు కనిపించే విధంగా ఇంటి బయట బిగించి, మీటర్ సర్వీస్ వైరు, స్తంభం నుంచి మీటర్ వరకు కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్ చౌర్యాన్ని అరికట్టాలని అధికారులను ఆదేశించారు. అధికారులు విద్యుత్ ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతులు చేయాలని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో నష్టాలను తగ్గించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ వృథాను తగ్గిస్తే సంస్థకు ఆదాయాన్ని సమకూర్చినట్టేనని పేర్కొన్నారు. కడప డివిజన్‌లో రూ.7.89 కోట్ల మేర బకాయిలు పేరుకుపోయాయయని పేర్కొన్నారు. విద్యుత్ బకాయిల వసూళ్లపై అత్యధిక ప్రాధాన్యతతో దృష్టి సారించాలని చెప్పారు. ఉద్యోగులు నిర్దేశించిన ప్రాంతాలలో నివాసం ఉంటే ఆశించిన మేర ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. అధికారులు , సిబ్బంది కేటాయించిన ప్రాంతాలలో నివాసం లేకపోతే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో రాయచోటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్లు, ఎఇలు, జెఇలు, అకౌంట్స్ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఇ రమణ

కిడ్డీ బ్యాంకును వినియోగించుకోవాలి : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి - రాయచోటి

సహకార బ్యాంకులు ప్రారంభించిన కిడ్డీ బ్యాంకును పిల్లలు, తల్లిదండ్రులు వినియోగించుకోవాలని కలెక్టర్ గిరీష పిఎస్ సూచించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో 'భారత దేశ ఆర్థిక వ్యవస్థను 5 ట్రిలియన్ డాలర్‌కు పెంచడంలో సహకార సంఘాల పాత్ర' అనే థీమ్ తో 70వ సహకార వారోత్సవాలను జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముందుగా భారతదేశ మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా ఆయన చిత్రపటానికి శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, కలెక్టర్ గిరీష్ పిఎస్, డిసిసి బ్యాంక్ చైర్మన్ ఝాన్సీ రాణి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో 70వ సహకార వారోత్సవాలు (14 నవంబర్ నుండి 20 నవంబర్) మన జిల్లాలో జరుపుకోవడం ఆనందంగా ఉంటున్నారు. సహకార బ్యాంకులు మంచి వృద్ధి సాధించి వ్యవసాయ రంగంలో ఉండే వారికి రుణాలు ఎక్కువగా ఇచ్చి వారిని ఆదుకోవాలని సూచించారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా చిన్న పిల్లలకు బ్యాంకు ఖాతాలను తెరిచి వారికి చిన్నతనం నుంచే డబ్బు విలువను తెలియజేసే కిడ్డీ బ్యాంక్‌ను ప్రారంభిస్తున్నందుకు జిల్లా సహకార బ్యాంకు మేనేజ్మెంట్ ని అభినందించారు. ప్రస్తుత విద్యా విధానంలో ఆర్థిక అవసరాలు భవిష్యత్తులో ఆర్థిక స్థితిగతుల గురించి అవగాహన తక్కువగా ఉందని, దీనిని పెంపొందించాల్సిన అవసరం ఎంతో ఉందని తెలిపారు. డిసిసిబి వారు ప్రారంభించిన కిడ్డీ బ్యాంక్ అనే వినూత్న కార్యక్రమం చాలా ఉపయోగకరమని చెప్పారు. శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త , ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో సహకార బ్యాంకుల సేవలు ఎంతో ప్రధానమని కొనియాడారు. కిడ్డీ బ్యాంక్ ద్వారా చిన్న పిల్లలు బ్యాంకు ఖాతాలను తెరిచి భవిష్యత్తు అవసరాలను తీర్చుకోవాలని సూచించారు. డిసిసిబి చైర్మన్ ఝాన్సీ రాణి క్రియాశీలకంగా పనిచేసే బ్యాంకుకు లాభాలు వచ్చే విధంగా కృషి చేశారన్నారు. జిల్లా సహకార శాఖ అధికారి గురు ప్రకాష్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, ప్రతి జిల్లా లో డిసిసిబి బ్యాంకు ద్వారా 50 వేల ఖాతాలను తెరిచే లక్ష్యాన్ని నిర్దేశించారని, దానిని చేరుకునేందుకు అందరం కృషి చేస్తామని చెప్పారు. డిసిసిబి చైర్మన్ మాట్లాడుతూ డిసిసిబి బ్యాంకును లాభాల బాటలో పయనించేందుకు సహకరించిన నాబార్డుకి కృతజ్ఞతలు తెలియజేశారు. జాతీయస్థాయిలో సహకార బ్యాంకులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు లిమిటెడ్ కి మొదటి ర్యాంకు వచ్చిందని గుర్తు చేశారు వారోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి అనుమతించిన కలెక్టర్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో అప్పుల్లో ఉన్న బ్యాంకును లాభాలలోకి తీసుకొచ్చామని తెలిపారు. డిసిసిబి బ్యాంకులలో ఈ స్టాంపింగ్ వంటి ఎన్నో సౌకర్యాలు ఉన్నాయని ప్రజలందరూ వాటిని వినియోగించుకోవాలని సూచించారు. డ్వాక్రా రుణాలపై అత్యంత తక్కువ వడ్డీ 8.3 శాతానికి రుణాలు ఇస్తున్న బ్యాంక్ ఒక్క కడప డీసీసీ బ్యాంక్ మాత్రమే అని డ్వాక్రా సంఘాలు ఈ అవకాశం వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లాలో బ్యాంకు ఖాతాలు తెరిచిన కొంతమంది చిన్న పిల్లలకు వారి పేరుతో కిడ్డీ బ్యాంక్ కిట్లను, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఉద్యోగులకు ఆరోగ్య బీమా కార్డులను ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో నాబార్డ్ డిడిఎం విజయ విహారి, డిసిసిబి బ్యాంకు అధికారులు, కిడ్డీ బ్యాంకు ఖాతాలు తెరిచిన విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సంక్షేమంలో దేశానికే ఆదర్శం : జడ్‌పి చైర్మన్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. మంగళవారం మదనగోపాలపురం సచివాలయాల పరిధిలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా జగన్మోహన్‌రెడ్డి హయాంలో రాష్ట్ర పాలన సాగుతోందని పేర్కొన్నారు. విద్య, వైద్య రంగాల్లో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి సరికొత్త సంక్షేమ చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. గత చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలను ఎందుకు పెట్టలేకపోయారో ప్రజలు ఆలోచించాలని తెలిపారు. ప్రజా సంక్షేమం గురించి వారికి పట్టదని, అందుకే పేదల సంక్షేమాన్ని చంద్రబాబు చిన్నచూపు చూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను ఏనాడు చంద్రబాబు పట్టించుకోలేదని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎల్లారెడ్డి, వైసిపి నాయకులు శరత్ కుమార్‌రాజు, విశ్వనాథ్‌రాజు, రామ్మోహన్‌నాయుడు, గంగిరెడ్డి, భాస్కర్ రాజు, పెంచలయ్య, మధు, రెడ్డయ్య, కుర్ర శివ, ఎర్రబల్లి వెంకటసుబ్బయ్య, కుర్ర సుబ్బారెడ్డి, పెంచలయ్య పాల్గొన్నారు.



సంక్షేమ బోర్డును ప్రారంభిస్తున్న ఆకేపాటి, మేడా



విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ యువరాజ్

వాలీబాల్ జట్టుకు 'మిట్స్' విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-మదనపల్లె

మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో సిఎస్ఇ చివరి సంవత్సరం చదువుతున్న ఎస్.మధన్ మోహన్‌రెడ్డి వాలీబాల్ పురుషుల విభాగంలో అనంతపురం జెఎన్‌టియు ఇంటర్ యూనివర్సిటీ ఎంపికల్లో యూనివర్సిటీ టీంకు ఎంపికైనట్లు ప్రిన్సిల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. కెఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన ఎంపికల్లో ప్రతిభ కనపరిచి యూనివర్సిటీ టీంకు ఎంపికయ్యాడన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని బెళగావిలో జరుగు ఇంటర్ యూనివర్సిటీ పోటీలలో పాల్గొంటారన్నారు. ఎంపికైన విద్యార్థిని కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్‌చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదరన్, అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

నేడు అన్నపూర్ణాదేవి విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

పట్టణ పరిధిలోని అయ్యప్ప ఆలయంలో బుధవారం అన్నపూర్ణాదేవి విగ్రహాన్ని ప్రతిష్టించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు తెలిపారు. మంగళవారం ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ధర్మకర్తలు మాట్లాడుతూ రెండు రోజులు ఈ కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ నెల 27వ తేదీ వరకు అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేస్తున్నామన్నారు. సమావేశంలో ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు పాల ప్రకాష్, ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి, కోశాధికారి దాము ఆచారి, ఆలయ గురుస్వామి సత్యనారాయణ, ఆలయ పురోహితుడు కాళీ చరణ్, ఆలయ నిర్వాహక కమిటీ ప్రతినిధులు కొత్తపల్లి నాగరాజు, కుప్పా రమేష్ బాబు, ఆదినారాయణ, పులి కృష్ణ పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ప్రమాదాలు నివారించాలి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

కడప నుండి రాజంపేట, కోడూరు మీదుగా తిరుపతికి వెళ్లే ప్రధాన జాతీయ రహదారిలో తరచూ జరుగుతున్న ప్రమాదాలను నివారించాలని జనసేన, టిడిపి నాయకులు కోరారు. మంగళవారం ఆర్అండ్‌బి ఇఇ సహదేవరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రహదారిపై రద్దీగా వాహనాలు తిరుగుతుంటాయని, ఆ క్రమంలో మలుపులు, కొన్ని ప్రమాదకరమైన ప్రదేశాలను ప్రత్యేకంగా గుర్తించి ప్రయాణికులు ప్రమాదాల బారిన పడకుండా రహదారిపై తక్షణ రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. తరచూ అనేకమంది ప్రజలు వాహన ప్రమాదాలకు గురై ప్రాణనష్టం జరుగుతున్నా ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదని, ఈ విషయమై ఇఇతో పాటు జాతీయ రహదారి డివిజన్ అధికారి దృష్టికి కూడా తీసుకుపోయామన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు రామశ్రీనివాస్, వెంకటయ్య, యువ నాయకులు నంద్యాల హరి, మన్నేరు సూరిబాబు, టిడిపి నాయకులు అబూబకర్, వాణి శంకర్, కరీం, బాలాజీ, మహబూబ్ బాషా, రామాంజులు పాల్గొన్నారు.



ఆర్అండ్‌బి ఇఇకి వినతి పత్రం సమర్పిస్తున్న టిడిపి, జనసేన నాయకులు

ఆరోగ్యశ్రీ పథకం అనారోగ్యం పాలైంది : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె : జగన్‌రెడ్డి పాలనలో ఆరోగ్యశ్రీ పథకం అనారోగ్యశ్రీగా మారిందని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్‌స్థాయి మెరుగైన వైద్యం ఉచితంగా అందించాలనే లక్ష్యంతో 2007లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశ పెట్టిందని తెలిపారు. వైసిపి పాలనలో నిధుల కొరతతో ఆరోగ్య శ్రీ పథకాన్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు.

వైసిపి మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - రాయచోటి

నంద్యాల జిల్లా కొలిమిగుండ్లకు చెందిన దళిత న్యాయవాది మందా విజయ్‌కుమార్‌పై దాడి చేసిన వైసిపి మూకలను కఠినంగా శిక్షించాలని ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని భారత న్యాయవాదుల సంఘం (ఐఎఎల్) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్ డిమాండ్ చేశారు. న్యాయవాది విజయ్ కుమార్‌పై సోమవారం జరిగిన దాడికి నిరసనగా అన్నమయ్య జిల్లాభారత న్యాయవాదుల సంఘం మంగళవారం అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా కడప, అన్నమయ్య జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌ను ఆదర్శంగా తీసుకొని రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో రాజ్యాంగేతర శక్తులుగా వైసిపి కార్యకర్తలు తయారయ్యారని, రాజ్యాంగబద్ధంగా చట్టాల ప్రకారం కోర్టు ఆదేశాలను అనుసరించి నడుచుకునే వారంటే వైసిపి నాయకులకు ఇష్టం లేదని రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన ఏ వ్యవస్థను కూడా వీరు గౌరవించడం లేదని విమర్శించారు. హక్కుల సంఘం న్యాయవాది పి.రెడ్డయ్య మాట్లాడుతూ పోలీసులు తమ విధులను మరిచిపోయి న్యాయవాదిపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయకుండా వైసిపి కార్యకర్తలు చెప్పినట్లు విని న్యాయవాది పైనే తప్పుడు కేసును నమోదు చేయడం దుర్మార్గమన్నారు. అన్నమయ్య జిల్లా న్యాయవాదుల సంక్షేమ సమితి జిల్లా అధ్యక్షులు రాజకుమార్ రాజు మాట్లాడుతూ న్యాయవాది చంద్రశేఖర్‌పై పెట్టిన తప్పుడు కేసును తక్షణం రద్దుచేసి న్యాయవాదిపై దాడి చేసిన వైసిపి ముకలపై కఠిన చర్యలు తీసుకుని తక్షణ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిసి న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షులు డి.నాగముని, ఐఎఎల్ సహాయ కార్యదర్శి మిఠాయిగిరి ఖాదర్‌బాషా, ఉదయగిరి రామాంజనేయులు, సీనియర్ న్యాయవాదులు ధనుంజయ్ కుమార్, చిన్నయ్య, కృష్ణయ్య, టి.వి. రమణ, మంద నాగేశ్వరరావు, హుమాయూన్ బాషా, రవిశంకర్, వరలక్ష్మి, సుబ్బరాయుడు, ఖిజరలి, బి.వి రమణ, ఇలియాస్ భాష, ఉత్తేజ్ కుమార్ రావు న్యాయవాదులకు మద్దతుగా ప్రజా సంఘాల నాయకులు సిపిఐ విశ్వనాథ నాయక్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బండి ఈశ్వర్, బంజారా సంఘం శంకర్ నాయక్ పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న న్యాయవాదులు

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు : ఎమ్మెల్యే



విద్యార్థులతో ఎమ్మెల్యే నవాజ్‌బాషా, అధికారులు

ప్రజాశక్తి-మదనపల్లె

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ఎమ్మెల్యే ఎం.నవాజ్ బాషా అన్నారు. మంగళవారం పట్టణంలోని రెడ్డెప్ప నాయుడు కాలనీ, సిటిఎం రోడ్డు, గొల్లపల్లి సర్కిల్‌లోని గ్రంథాలయాల్లోలో వారోత్సవాలను 7వ వార్డ్ కౌన్సిలర్ లతా సుధాకర్ ఆధ్వర్యంలో గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని గ్రంథాలయంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల విశ్రాంత కరస్పాండెంట్ మునిరత్నం, పాలిటెక్నిక్ కాలేజ్ లైబ్రేరియన్ జనార్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు ఎస్.వి.రమణ, రహీం, ఎం.వి.రమణ, రేణుకమ్మ, కో-ఆప్షన్ మెంబర్ శారదమ్మ, మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీల, వైసిపి నాయకులు బెలే రెడ్డి ప్రసాద్, సుధాకర్, ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి ఆర్.వి.రమణ, ఉపాధ్యాయులు హరికృష్ణ, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి రావు, జడ్‌పి హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **కలకడ:** గ్రంథాలయాన్ని పుస్తక భాండాగారాలని కలకడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి కొనియాడారు. మండల కేంద్రంలోని కలకడ శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన గ్రంథాలవారోత్సవాలలో మాట్లాడారు. జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా పుస్తకాలు చదివే కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలను సందర్శించి పుస్త కాలు చదవడం పట్ల ఆసక్తిని పెంచుకోవాలన్నారు. **రామాపురం:** జిల్లా గ్రంథాలయ సంస్థ కడప వారి ఆధ్వర్యంలో జరిగే 56వ జిల్లా గ్రంథా లయ వారోత్సవాల ను మండల కేంద్రమైన రామాపురంలోని శాఖ గ్రంథాలయంలో ఎంఇఒ ప్రారంభించారు. గ్రంథాలయాలకు వచ్చి పుస్తకాలు చదవడం వల్ల విద్యా ర్థులు తమ జ్ఞానాన్ని పెంపొందించుకో వచ్చన్నారు. కార్యక్ర మంలో గ్రంథాలయ అధికారి సూర్యనారాయణరెడ్డి, ఎంఆర్‌సి సిబ్బంది గోవర్ధన్, చంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు. **కలికిరి:** గ్రంథాలయాలతో ప్రతి ఒక్కరూ విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునని జడ్‌పిటిసి పద్మజ లోకవర్ధన్ తెలిపారు. శాఖ గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలు గ్రంథాలయ అధికారి విజయకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధులుగా జడ్‌పిటిసి పద్మజ, ఎంపిపి నూర్జహాన్ పాల్గొన్నారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ వారోత్సవాలు 15న పుస్తక ప్రదర్శన ఏర్పాటు, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులును స్మరించుట, 17న కవిసమ్మేళనం రచయితల సందేశాలు, 18న పాఠశాల విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహణ, 19న దిశ చట్టం, సాధికారికతపై చర్చ, 20 న డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన, జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు వేడుకలు జరుగుతాయని తెలిపారు. **బి.కొత్తకోట :** బి.కొత్తకోట శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఇఒ రెడ్డి శేఖర్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. **తంబళ్లపల్లి :** గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి జిలానిబాషా ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ప్రాథమిక పాఠశాలలో ఎంఇఒ నాగసుబ్బరా యుడు నెహ్రూ జీవిత చరిత్ర స్వాతంత్రోద్య మంలో నెహ్రూ పాత్ర పై విద్యార్థులకు వివరిం చారు. విజేత విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

27 నుంచి కులగణన : గిరీష

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో ఈనెల 27 నుంచి డిసెంబర్ 10 వరకు కులగణన కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ గిరిష పేర్కొన్నారు. మంగళ వారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కులగణన, వికసిత్ భారత్, ఆడుదాం ఆంధ్ర, రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు తదితర అంశాలపై ఆర్డీవోలు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కుల గణన గురించి సమీక్షిస్తూ తహశీల్దార్లు మండల స్థాయిలో నోడల్ అధికారిగా ఉంటారని తెలిపారు. సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి కుల గణన చేపట్టాలని తెలిపారు. కులగణలలో వాలంటీర్లను ఉపయోగించుకోరాదని తెలియజేశారు. వాలంటీర్లను కేవలం కార్యక్రమం గురించి తెలియజేసేందుకు మాత్రమే వినియోగించుకోవాలన్నారు. కుల గణన గురించి ఇంటింటికి వెళ్లి సేకరించిన వివిధ అంశాలను ప్రత్యేకంగా తయారుచేసిన మొబైల్ యాప్‌లో పొందుపరచాలని ఆదేశించారు. వాలంటీర్లకు,సచివాలయ సిబ్బందికి శిక్షణను ఇచ్చి కుల గణన గురించి పూర్తిగా అవగాహన కల్పించాలన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం గురించి సమీక్షిస్తూ కార్యక్రమంలో క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ అనే ఐదు రకాల ఆటలుంటాయని తెలిపారు. సచివాలయాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని ఆటలను నిర్వహించాలని తెలిపారు. సచివాలయ స్థాయి, మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి ఆటలు ఉంటాయని తెలిపారు. సమీక్షలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, ఆర్‌డిఒలు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, మండల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-కడప అర్బన్

కడప నగరం సాయిపేటలోని ఎస్‌విఆర్ హైస్కూల్‌లో విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మంగళవారం బహుమతులు అందజేశారు. గత సంవత్సరంలో ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు సిల్వర్ మెడల్, రూ.వెయ్యి నగదు బహుమతిగా అందజేశారు. బహుమతులను సుగావాసి, చిట్టెం ఫ్యామిలీ తరపున ప్రకాష్ చేతుల మీదుగా ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్‌విఆర్ హైస్కూల్ కరస్పాండెంట్ ఆవుల సుధాకర్, ప్రధానోపాధ్యాయులు కాటిబోయిన సురేష్, ఎఒ నిరంజన్‌రెడ్డి, గణిత ఉపాధ్యాయులు నాగేంద్ర, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రకాష్

ఘనంగా బాలల దినోత్సవం

ప్రజాశక్తి-వీరబల్లి

భారతదేశ మొట్టమొదటి ప్రధాని నెహ్రూ జయంతి వేడుకలను పురస్కరించుకుని మండల వ్యాప్తంగా మంగళవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు చిన్నారులను అభినందించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నెహ్రు చిత్ర పటం వద్ద నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా విఆర్‌డిఎస్ అధ్యక్షుడు సురేంద్రరెడ్డి మాట్లాడుతూ నెహ్రూ భారత స్వాతంత్ర్య సముపార్జనలో కీలక పాత్ర పోషించారు. 1947 ఆగస్టు 15న భారత తొలి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. చిన్నారు లను ఎంతగానో ఇష్టపడే ఆయన పుట్టిన రోజును జాతీయ బాలల దినోత్స వంగా జరుపుకుంటున్నారన్నారు. అనంతరం పిల్లలకు మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అసోసియేట్ సైన్స్ ఆఫీసర్ పల్లం రామచంద్ర, ఉపాధ్యాయులు రెడ్డయ్య, రవి చంద్రశేఖర్ రెడ్డి,సుబ్బారెడ్డి, రామంజులు రెడ్డి,విద్యార్థులు పాల్గొన్నారు. **ములకలచెరువు :** మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పలు పాఠశాలల్లో విద్యార్థులకు ఆటల పోటీ నిర్వహించి గెలుపొందిన విద్యార్థు లకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ వెంకటరమణ మాట్లాడుతూ మండలంలోని ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఉష, టీచర్లు మంజుల, వేమనా రాయణమ్మ పాల్గొన్నారు. **కలకడ :** మండల కేంద్రమైన కలకడ ఆదర్శ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్కూల్‌కమిటీ చైర్మన్ మస్తాన్‌అహ్మద్ పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్క విద్యార్థి సైనికులుగా, శాస్త్రవేత్తలుగా, ఉపా ధ్యాయు లుగా, రాజకీయ నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులు, పెద్దల యెడల గౌరవంగా మెల గాలని ప్రిన్సిపల్ మలంగషావలి సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు. కోన హెచ్ఎం చెంగల్‌రాయుడు, పాపిరెడ్డిగారిపల్లి, నమిడిచెర్ల జడ్‌పి హైస్కూల్, కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాల హెచ్ఎం అనిత, కలపడ జడ్‌పిహైస్కూల్ సరస్వతి ఆధ్వర్యంలో బాలల దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. **నందలూరు :** మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయలలి తకు మారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులను అందించారు. అంతకుముందు హెచ్ఎం, ఎంఇఒలు నాగయ్య, అనంతకృష్ణలు ఉపాధ్యా యులు జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగు ఉపాధ్యాయులు రమణమ్మ గత సంవత్సరంలో పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన లోకేష్, అక్షయలకు రూ.1500, రూ.1000లు నగదు బహుమతిని అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఖాదర్ బాషా, డాక్టర్ నాగేంద్రప్రసాద్, శిల్పి ఆనందాచారి, స్వర్ణలత, గౌరీ, గీత, రమణమ్మ, జ్యోతి ప్రియ, గంగనపల్లి వెంకటరమణ, బోగా వెంకట సుబ్బయ్య, లక్ష్మీనారాయణ, రవిశంకర్ రెడ్డి, విజయకుమారిలు పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల కేంద్రంలోని వెంకటేశ్వరనగర్‌లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా ఎంఇఒ-2 నాగ తిరుమలరావు విద్యార్థులకు విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఇఒ చక్రధర్‌రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బూర్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 25 యూనిట్స్ రక్తాన్ని సమకూర్చారు.అదేవిధంగా పిల్లలకు క్రీడాపోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన 300 మంది విద్యార్థులకు బహుమతులని ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు బాలసంజీవ్, ఎంఇఒలు నారాయణ, గౌస్ పీర్, సర్పంచ్ సుబ్బిరెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ నాగలక్ష్మి, యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ అధ్యక్షులు రాజశేఖర్,సభ్యులు సోము, సూరి, హరి, సురేంద్ పాల్గొన్నారు. **రాయచోటి :** మన భారతదేశానికి ప్రథమ ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అని డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ అన్నారు. నాలుగు సార్లు ప్రధానమంత్రిగా దేశానికి జనరంజక పాలన అందించిన నెహ్రూ పేరు సువర్ణ అక్షరాలతో భారతదేశ చరిత్ర పుటల్లో నిలిచి పోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి, కేక్ కట్ చేసి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షుడు రఫీ, ఆర్టీఐ చైర్మన్ అమీర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు చెన్నక్రిష్ణ, జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షులు మంజునాథ, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఖాదర్ వలీ, జిల్లా ఉపాధ్యక్షుడు దర్బార్, పట్టణ అధ్యక్షులు ఖాదర్ ఖాన్, యూత్ లీడర్ దినకర్, మండల అధ్యక్షులు రమణ, నూరుల్లా, శీను, రఘు, నాగరాజు, క్రిష్ణయ్య, శిద్దయ్య, అమీర్, బషీర్, జావీద్, అనాస్, మహ్మద్ అలీఖాన్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. **మదనపల్లె :** సంక్షోభం, క్లిష్ట పరిస్థి తులలో దేశాన్ని అన్ని రంగాలలో సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లి ప్రపంచంలో కీర్తి ప్రతిష్టలు తెచ్చిన ఘనత జవహర్ లాల్ నెహ్రూకి దక్కు తుందని కాంగ్రెస్ నేత ఎస్.రెడ్డిసాహెబ్ తెలిపారు. నెహ్రూ జయంతిని పురస్కరించుకొని స్థానిక చైతన్య అనాథ బాలల పాఠశాలలోని చిన్నారులకు పుస్తకాలు, పండ్లు పంచిపెట్టారు. చిన్నారులతో కలిసి నెహ్రూ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు ఎస్.కె.బాష, మహబూబ్ పీర్, పవన్, చలపతి, సోము, మహమ్మద్ పాల్గొన్నారు.



కలకడ : నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

కాఫీ పొడితో నెహ్రూ చిత్రం

రామాపురం : రామాపురంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఆర్ట్ మాస్టర్ ఆనందరాజు నెహ్రు జయంతి సందర్భంగా గంట సమయంలో నెహ్రూ చిత్రపటాన్ని చిత్రీ కరించారు. రంగులకు బదులుగా కాఫీ పొడితో నెహ్రూ చిత్రప టాన్ని చిత్రించడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆకర్షణంగా చూశారు. కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపల్ వి.వి. వరప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.


నెహ్రూ చిత్రాన్ని గీస్తున్న ఆనందరాజు

సంక్షేమ పాలన జగన్‌తోనే సాధ్యం : ఎమ్మెల్యే


మాట్లాడుతున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

ప్రజలకు సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా మళ్లీజగనే రావాలని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. మంగళవారం రాష్ట్రానికి జగన్మోహన్‌రెడ్డి ఎందుకు కావాలి 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా తవళం గ్రామంలో వైసిపి మండల అధ్యక్షులు సదాశివరెడ్డి, ఎంపిపి నరసింహులు, మండల సచివాలయాల కన్వీనర్ రామమోహన్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని తెలిపారు. 14 సంవత్సరాల ముఖ్యమంత్రి అని చెప్పుకుంటున్న చంద్రబాబు ప్రజలకు చేసిందేమీ లేదని, టిడిపి పరిపాలనలో జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేసి వారు సూచిం చిన వారికి మాత్రమే ప్రభుత్వ పథకాలు అందేవని అన్నారు. ప్రజలకు మెరు గైన పరిపాలనను అందించ డానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనేక విప్ల వాత్మక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా నెల రోజులపాటు మండలంలోని నాయకులు స్థానిక కార్యకర్తలు ప్రతి గ్రామంలోనూ ఒక్కరోజు స్థానికంగా ఉంటూ ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలను పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ఆర్ఐ. రమణారెడ్డి, వైస్ ఎంపిపి జయప్రకాశ్‌రెడ్డి, తట్టి శ్రీనివాసులురెడ్డి, సర్పం చులు సుబ్రమణ్యాం, చంద్రాయుడు, మహాదేవరెడ్డి, ఎంపిటిసిలు, శంకర, గంగాధర, రవి, గోపాలకృష్ణ, రమేష్, జి.వి రమణారెడ్డి, నరేంద్ర రెడ్డి, తహశీ ల్దార్ మంజుల, ఇఒపిఆర్‌డి చలపతిరావు, ఎస్ఐ రామకృష్ణ, పాల్గొన్నారు. **రైల్వేకోడూరు :** నవరత్నాల పథకాలతో పేద లందరికీ లబ్ది చేకూ రిందని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. అనంతరాజంపేట సచివాలయ-2 నందు జరిగిన వై ఎపి నీడ్ జగన్ అనే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని పాల్గొన్నారు. సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. నవరత్నాలు పథకాల ద్వారా ప్రజలందరికీ జీవన ప్రమా ణాలు కల్పన, సామాజిక న్యాయనినాదంతో ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ లకు సముచిత స్థానం కల్పిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపిధ్వజారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు, సిఐ మధుసూదన్‌రెడ్డి, ఎస్ఐ డాక్టర్ నాయక్, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజులు పాల్గొన్నారు. **కలకడ:** ప్రజా సంక్షేమ పథకాలే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి అండగా నిలుస్తాయని ఎంపిపి శ్రీదేవి రవికుమార్ పేర్కొ న్నారు. మండలంలోని బాటవారిపల్లి పంచాయతీలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కోన సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు వెంకట రమ ణారెడ్డి, పార్టీ కన్వీనర్ కమలాకర్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ మోహన్ రాజా, ఆర్‌బికె చైర్మన్ హరినాథ్‌రెడ్డి ఎంపిటిసి కృష్ణారెడ్డి, రవికుమార్, బయన్న, శివ, కుమార్‌రెడ్డి నరసింహారెడ్డి, మాధవరెడ్డి, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. **చిన్నమండెం :** మండలంలోని కేశపురం గ్రామ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో జడ్‌పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, ఎంపిడిఒ దివ్య, పంచాయితీ సక్రటరీ పద్మావతి, దేవనాథ్‌రెడ్డిలు పాల్గొని మాట్లాడారు. పేదలకు సంక్షేమ పథకాలు అందలంటే సిఎం జగన్ మళ్లీ సిఎంను చేయాలని అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు నీరం జన్‌రెడ్డి, ఎంపిటిసిలు రెడ్డెప్ప, వెంకటప్ప నాయుడు, సర్పంచు సుధాకర్, జిల్లా విజిలెన్స్ కమిటీ నెంబర్ చుక్క అంజనప్ప, నాయకులు ఈశ్వర్‌రెడ్డి, రామంజులురెడ్డి, అనంద్‌రెడ్డి, శివారెడ్డి, సుధాకర్‌రెడ్డి, కార్జునపాల్గొన్నారు.


జెండా ఆవిష్కరిస్తున్న సిబ్బంది

కందిలో సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

కందిలో సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు పొందవచ్చని కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ పిరు సాహెబ్, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీకాంత్‌లు పేర్కొన్నారు. మంగళవారం దిన్నెపాడు పంచాయతీలోని పర్వతరెడ్డిగారిపల్లి, దిన్నెపాడు గ్రామాలలో కందిపంటనుపరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ కంది మొగ్గ దశలో ఉన్నప్పుడు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. కందిలో ఎక్కువగా శనగపచ్చ పురుగు మొదట దశలో లార్వాను గుర్తించాలన్నారు. దీనికి నివారణకు నవలురాన్ పిచికారి చేయాలన్నారు. నవంబర్, డిసెంబర్ మాసాలలో మామిడిలో చేపట్టిన చర్యలు గురించి వివరించారు. తేనెమంచు పురుగు నివారణకు చర్యలు చేపట్టాలని ఇది మంచుకు ఆశిస్తుందని పూత రాణి కొండ చేస్తుంది దీనికి చేపట్టాలని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌బికె వ్యవసాయ సహాయకులు పవన్ కుమార్ రైతులు పాల్గొన్నారు.


రైతులకు సూచనలు ఇస్తున్న కెవికె శాస్త్రవేత్తలు

డిజిటల్ గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కడప అర్బన్

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో డిజిటల్ గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని గ్రంథాలయ చైర్ పర్సన్ ఉషారాణి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారో త్సవాలను ప్రారంభించారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. గ్రంథాలయ పితామహులు గాడి చర్ల హరి సర్వోత్తమరావు, చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ జిల్లాలో గ్రంథాల ఏర్పాటుకు స్థల సేకరణ, నిర్మాణానికి చర్యలు తీసు కుంటున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పులివెందులకు వచ్చిన సందర్భంలో గ్రంథాలయాలు అవసరమైన స్థలం సేకరించాలని కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. గోపవరం, రామాపురంలో భవనాలు ఏర్పాటు చేయనున్నామని చెప్పారు విద్యార్థులను గ్రంథాలయాల వైపు మళ్ళించే ందుకు లైబ్రరీ అవర్ ఏర్పాటు చేయాలని డిఇఒ కోరామని చెప్పారు. ఈనెల 19న వారోత్సవాల ముగింపు సభ కలెక్టరేట్ లోని స్పందనహాలులో నిర్వహిస్తామని పేర్కొన్నారు.

విద్యార్థినులు కష్టపడి చదవాలి

వల్లూరు : విద్యార్థినులు కష్టపడి చదివినప్పుడే మంచి భవిష్యత్తు ఉంటుందని ఎస్ఐ పెద్ద ఓబన్న తెలిపారు. మంగళవారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శ్రీ వెంకటలక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థినులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థినులు సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకుంటే విజయం వర్తిస్తుందన్నారు. సమయం వృథా చేయకుండా చదువుపై దృష్టి సాధించాలన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యనబిసిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. కార్యక్రమంలో ఎఎస్ఐ మోహన్‌రావ్, కానిస్టేబుల్ నాగరాజు , పాల్గొన్నారు.

తిరుణాల ఏర్పాట్లు పరిశీలన

కలసపాడు : సగిలేరు ఒడ్డున ఉన్న పరిశుద్ధ పేతురు మరియు పరిశుద్ధ పౌలు చర్చి 136 వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం సాయంత్రం సిఐ చిరంజీవి, ఎస్ఐ నాగమురళీ తన సిబ్బందితలో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. వాహనాల పార్కింగ్, తాగునీరు, బారికేడ్లు, తెలుగుగంగ కాలువ వద్ద బారిడేట్లు, అంగళ్లు వంటి ఏర్పాట్లపై నిర్వాహకులతో చర్చించారు. కార్యక్రమంలో పాస్టరేట్ చైర్మన్ రెవరెండ్ ఆశిష్ గాబ్రియెల్ బాబు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


డాక్టర్ విజయ్‌కుమార్‌ను సన్మానిస్తున్న డిఎంహెచ్ఒ కొండయ్య, సిబ్బంది

పిల్లల్లో శ్వాసకోశ వ్యాధులు గుర్తించండి : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి-రామాపురం

ఐదేళ్ల లోపు ఉన్న పిల్లలకు శ్వాసకోశ వ్యాధులను గుర్తించి తల్లులకు అవగాహన కల్పించాలని డిఎంహెచ్ఒ కొండయ్య అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం శ్వాసకోశ వ్యాధులపై ఆరోగ్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ చిన్న పిల్లలకు శ్వాసకోస ఉన్న పిల్లలకు తల్లిదండ్రులతో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. అనంతరం జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి జి.ఉషశ్రీ మాట్లాడుతూ గ్రామాలలో శ్వాస కోసం వ్యాధులను గుర్తించి తల్లిదండ్రులతో మాట్లాడి దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురావాలన్నారు. స్థానిక పిహెచ్‌సిలో వైద్యునిగా విధులు నిర్వర్తిస్తూ ఉన్నత విద్య కోసం కర్నూలు వెళ్తున్న విజయ్‌కుమార్‌ను దుశ్శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మార్కెట్‌కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, జడ్‌పిటిసి మాసన వెంకటరమణ, సర్పంచ్ అయోధ్య పురం నాగభూషణ్‌రెడ్డి, ఇఒపిఆర్‌డి ఉషారాణి, డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ వినోద్‌కుమార్, డాక్టర్ దివ్యశ్రీ, జిల్లా మలేరియా సహాయకుడు ప్రసాద్, సిహెచ్ఒ ఇలియాజర్, సుబ్బయ్య. ఉమామహేశ్వరి. ఎఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బందిపాల్గొన్నారు.

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి

- కొర్రపాటి సుదర్శన్‌నాయుడు

ప్రజాశక్తి-పెనగలూరు


సుదర్శన్ నాయుడు

టిడిపి తోనే సంక్షేమ పాలన, రాష్ట్రాభివృద్ధి సాధ్యమని రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి కొర్రపాటి సుదర్శన్‌నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రం లో బటన్ నొక్కుడు కార్యక్రమాలు మినహా మరే అభివృద్ధికి నోచుకోలేదన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు దగా పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక మాఫియాతో ప్రజలకు ఇసుక దొరకడం కరువైందని ఇసుక బంగారంను తలపిస్తూ భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేకుండా చేసిన ప్రభుత్వం ఇదేనన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైసిపి శ్రేణుల దాడులు, భూ కబ్జాల కు అడ్డు అదుపు లేకుండా పోయిందని విమర్శించారు. తెదేపా భవిష్యత్ గారెంటీ కార్యక్రమానికి అడుగడుగనా అనూహ్య స్పందన లభి స్తోందని అన్నారు. మహాశక్తి పథకం ఆడబిడ్డ నిధి కింద 18 నుంచి 60 సం మహిళలకు నెలా నెలా 1500లు, మహిళలకు జిల్లా వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వంద నం పేరుతో కుటుంబంలో విద్యార్థులు ఎంత మంది ఉంటే అందరికీ ఏటా పది హేను వేలు ఇస్తారాన్నారు. యువగళం పేరుతో యువకులకు మూడు వేలు ప్రతి నెలా నిరుద్యోగ భృతి, బిసి లకు రక్షణ..పూర్ టురిచ్ పథకాలు ఎంతగానో ప్రజలకు ఉపయోగపడతాయన్నారు. జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్‌రాజు, నియోజక వర్గ ఇన్‌ఛార్జి విశ్వనాథ నాయుడు తమదైన శైలిలో గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు.

ఎంపిటిసికి ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలోని పరస్తోపు ఎంపిటిసి సరోజమ్మ భర్త వెంకటస్వామి (80) అనాఆరోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పెద్దరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, ఆర్‌బికె చైర్మన్ రెడ్డి మల్ రెడ్డి, సర్పంచ్ పార్వతమ్మ , శ్రీనివాసులు మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

ఘనంగా సహకార బ్యాంక్ వారోత్సవాలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

తంబళ్లపల్లి సింగిల్‌విండో కార్యాలయంలో సహకార బ్యాంకు వారో త్సవాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సహకార బ్యాంక్ సిఇఒ భాస్క ర్‌రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది రైతులతో కలిసి జెండా ఆవిష్క రించారు. సహకార సంఘాల మధ్య పరస్పర సహకారం ఏర్పరచి రైతుల ఆర్థిక అభివృద్ధికి సింగిల్ విండో తన సహకారం అందిస్తుందన్నారు. సహకార బ్యాంక్ సూత్రాలను పాటిస్తూ బ్యాంకు అభివృద్ధికి, రైతుల సాధికారతకు కృషి చేస్తాని తెలిపారు.


జెండా వందనం చేస్తున్న బ్యాంకు సిబ్బంది, రైతులు


సాయినాథ్‌ను అభినందిస్తున్న జనసేన కార్యకర్తలు

జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా సాయినాథ్

ప్రజాశక్తి-ములకలచెరువు

నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జిగా ములకలచెరువుకు చెంది న పోతుల సాయినాథ్ నియ మితుల య్యారు.ఈ మేరకు జనసేన అదిష్టా నం నుంచి ఉత్తర్వులు వెలువ డ్డాయి. తనపై నమ్మకంతో తనకు తంబళ్లపల్లి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించిన జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.అదిష్టానం ఆదేశాలను మేరకు మిత్రపక్షం టిడిపిని కలుపుకుని నియో జకవర్గంలో పార్టీ అభివృద్ధికి కృషిచేస్తూ, వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం శక్తివంచన లేకుండా తనవంతు పాటుపడతానన్నారు. సాయినాథ్ నియామకం పట్ల నియోజకవర్గంలోని జనసైనికులు హర్షం వ్యక్తం చేశారు.

కుక్కల దాడిలో గాయపడిన జింక

- అటవీ అధికారులకు అప్పగింత

ప్రజాశక్తి-బి.కొత్తకోట

కుక్కల దాడి నుంచి జింకను కాపాడి ఫారెస్ట్ అధికా రులకు ప్రజలు అప్పగించారు. మంగళవారం పట్టణంలోని రంగ సముద్రం రోడ్డు సమీపంలో రోడ్డు దాటుతున్న జింకను కుక్కలు దాడి చేయడంతో గాయపడింది. అటు గా వెళుతున్న మోడల్‌స్కూల్ చైర్మన్ చీకుర్తి శంకర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, ధర్మేంద్ర, గణేష్, ఉదయ్‌లు కుక్కలు దాడి నుంచి జింకను కాపాడారు.అనంతరం వైద్య సేవలు అందించి హార్సిలీహిల్స్ ఫారెస్ట్ అధికారి సతీష్, మలకలచెరువు అటవీశాఖ అధికారి హనుమంతుకు అప్పగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటవీ సంపద, వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.


గాయపడిన జింకను అటవీశాఖ అధికారులకు అప్పగిస్తున్న స్థానికులు


బాధితుడికి చెక్కును అందిస్తున్న ముక్కా రూపానందరెడ్డి

బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఓబులవారిపల్లి

మండల కేంద్రంలోని ఓబులవారిపల్లిలో నివాసమున్న సయ్యద్ ఖాసిం అనే వ్యక్తికి చెందిన ఇల్లు ఇటీవల అగ్నిప్రమాదానికి గురై కాలిపోయింది. విషయం తెలుసుకున్న ముక్కా రూపానంద్‌రెడ్డి కాలి పోయిన ఇంటిని పరిశీలించి ముక్కారూపానందరెడ్డి ఫౌండేషన్ ద్వారా లక్ష రూపాయలు చెక్కును అందజేసి అండగా ఉంటామని భరోసా కల్పించారు.కార్యక్రమంలో ముక్కా సాయివికాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, బత్తిన వేణుగోపాల్‌రెడ్డి సీనియర్ నాయకులు సానుగారి సుబ్బారెడ్డి, ముక్కావారిపల్లి సర్పంచ్ అరవశ్రీధర్, షేక్‌మస్తాన్‌వల్లి, జమీర్, అక్బర్‌బాషా పాల్గొన్నారు.

శ్రీబాలా మౌన్వీశ్వర గుడికి విరాళం

మండలంలోని రెడ్డివారిపల్లి పంచాయతీలో అరుంధతివాడలో నూతన నిర్మిస్తున్న శ్రీబాలా మౌన్వీశ్వర గుడికి ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ తరుపున చైర్మన్ రూపానందరెడ్డి రూ.50 వేలు విరాళం అందించారు. కార్యక్రమంలో ముక్కా సాయివికాస్ రెడ్డి సి.చిన్నయ్య, తల్లారి సిద్ధయ్య, చిన్న చెంచయ్య, సుధాకర్, తల్లారి నరసింహులు, బాలాజీ జనరదన్ పాల్గొన్నారు.

జిఒను సవరించండి

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల ఇంటి స్థలాల కేటాయింపులో ప్రభుత్వం జారీ చేసిన జిఒలో సవరింపులు చేయాలంటూ రైల్వేకోడూరు జర్నలిస్టులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు కొరముట్లతో మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన జిఒ ప్రకారం ఇళ్లస్థలాలు కొంతమందికే అర్హత ఉంటుందని ఆ జిఒను సవరించి జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వాలంటే పలు ఆంక్షలు పెట్టి జిఒను ఇవ్వడం సమంజసం కాదని జర్నలిస్టు పేర్కొన్నారు.

నేడు సుండుపల్లిలో 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి-సుండుపల్లి

స్థానిక ఎంపిడిఒం కార్యాలయంలో బుధవారం కలెక్టర్ గిరీష ఆధ్వర్యంలో జగన్నన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరుగుతుందని, జెసి, జిల్లా అధికారులు హాజరవుతారని ఎంపిడిఒ రామచంద్ర తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చిన వాటికి పరిష్కారం లభిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వీధి దీపాలు ఏర్పాటు

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల కేంద్రంలోని పుల్లంపేట గ్రామపంచాయతీలో స్థానిక సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం విద్యుత్ ఎల్ఇడి దీపాలకు మమ్మతులు, నూతన విద్యుత్ ఎల్ఇడి దీపాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామంలో పారిశుధ్యం, విద్యుత్ దీపాల ఏర్పాటులో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. పంచాయతీలో ఎవరైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకుని వస్తే తక్షణమే వాటిని పరిష్కరిం చేందుకు కృషి చేస్తానని చెప్పారు. రాత్రి వేళల్లో విష సర్పాల ప్రభావం అధికంగా ఉంటుందని ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా వీధి దీపాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పెంచలయ్య, ఇఒ విఆర్‌డి ప్రకాశం పాల్గొన్నారు.


వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

అందుబాటులోకి ఫిజియోథెరపీ సేవలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

స్థానిక వైద్య విధాన పరిషత్ ప్రభుత్వ ఆస్పత్రిలో ఫిజియోథెరపీ సేవలు అందుబాటులో వచ్చినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటరామయ్య తెలిపారు. నూతన ఫిజియోథెరపిస్ట్‌గా ఎస్.శారద మంగళవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆస్పత్రిలో ప్రజలకు అందుబాటులో ఉండి సకాలంలో అన్ని రకాల ఫిజియోథెరపీ సేవలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.

నేడు రాష్ట్ర స్థాయి స్కూల్ బ్యాండ్ కాంపిటీషన్ పోటీలు

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల కేంద్రమైన ఎస్‌బివిడి సభ సంస్థల క్రీడా ప్రాంగణంలో బుధవారం రాష్ట్రస్థాయి స్కూల్ బ్యాండ్ కాంపిటీషన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర వ్యాయామ తనిఖీ అధికారి భానుమూర్తిరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం ఉదయం 9 గంటలలోపు క్రీడాకారులు క్రీడా ప్రాంగణానికి చేరుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సభా సంస్థల కరస్పాండెంట్ నూకల శ్రీరాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీమోహన్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

'భవిష్యత్తు గ్యారెంటీ'పై అవగాహన

ప్రజాశక్తి-పెద్దమండ్యం : మండల కేంద్రం పెద్దమండ్యంలో మండల అధ్యక్షులు జిట్టా వెంకటరమణ ఆధ్వర్యంలో మంగళవారం మండల తెలుగు యుత అధ్యక్షులు గంగాధర్ ఇంటి దగ్గర భవిష్యత్తు గ్యారంటీ, బాబుతో షూరిటీపై మీది అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లా డుతూ ప్రతి టిడిపి కార్యకర్త పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనియేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తంబళ్లపల్లి రైతు అధ్యక్షులు సుధాకర్ నాయుడు, కురబలకోట మండల రైతు అధ్యక్షులు రాజా రెడ్డి, జనసేన,మండల అధ్యక్షుడుశంకర, మండల కమిటీ నాయకులు, క్లస్టర్, యూనిట్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైవీయూ పరిధిలో ఆనర్స్ కోర్సు : విసి

కడప అర్బన్ : యోగి వేమన విశ్వవిద్యాలయం క్యాంపస్‌తో పాటు అనుబంధ కళాశాలలో నాలుగేళ్ల ఆనర్స్ కోర్సును నాలుగో సంవత్సరం లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు విసి ఆచార్య చింతా సుధాకర్ వెల్లడించారు. మంగళవారం ఆయన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య, ప్రిన్సిపల్ ఎస్.రఘునాథరెడ్డితో కలిసి జాతీయ విద్యా విధానం -2020 అమలులో భాగంగా నాలుగేళ్ల డిగ్రీని అందుబాటులోకి తెస్తూ ఆ వివరాలను వెల్లడించారు. డిగ్రీ పూర్తయిన, ఏపీ పీజీ సెట్ రాసి సీటు పొందని, ఇన్‌స్టంట్‌లో ఉత్తీర్ణులైన వారు వైవీయూతోపాటు పాటు జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన 20 డిగ్రీ కళాశాలలో ఆనర్స్ కోర్సు నాలుగో ఏడాదిలో చేరేందుకు అద్భుత అవకాశం అన్నారు. గ్రామీణ విద్యార్థులకు విశ్వవిద్యాలయ విద్యను అందించడమే లక్ష్యంగా వైవీయూలో 19 కోర్సులలో ప్రవేశాలు ఈ విద్యా సంవత్సరం కల్పిస్తు న్నామన్నారు. నాలుగేళ్ల ఆన్సర్ నాలుగో ఏడాదిలో చేరడం ద్వారా తర్వాత పీజీ రెండో సంవత్సరంలో నేరుగా ప్రవేశం పొందవచ్చన్నారు. ఎలాంటి పరీక్ష లేకుండా విశ్వవిద్యాలయంలో చదివే అద్భుత అవకాశం ఈ కోర్సుల ద్వారా లభిస్తోందన్నారు. దరఖాస్తులను www.yvu.edu.inలో డౌన్‌లోడ్ చేసుకుని పూర్తిచేసి అన్ని రకాల అర్హత పత్రాలను జతపరిచి ఈనెల 25 లోపు విశ్వవిద్యా లయంలోని ప్రవేశాల సంచాలకుల కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

పది లీటర్ల నాటుసారా స్వాధీనం

ప్రజాశక్తి-నిమ్మనపల్లి : నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపి నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు మండలంలోని రెడ్డివారిపల్లి గ్రామం సమీపంలో బాలేవాండ్లపల్లె కు చెందిన గంగులప్ప కుమా రుడు గంగాధరా అనే వ్యక్తి నాటుసారాను తీసుకువచ్చి అమ్ముతున్నట్లు పోలీసు లకు సమాచారం అందిందన్నారు. ఆ సమాచారం మేరకు మంగళవారం నాటుసారా విక్రయ స్థావరంపై దాడి చేసి గంగాధరాను అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి పది లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. గంగాధరాను అరెస్టు చేసి, కేసునమోదు చేసి రిమాండ్‌కు పంపి నట్లు తెలిపారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.